# అతి ముఖ్యమైన నిబంధనలు మరియు షరతులు

Powered by:
SBI card

TATA CARDS
Put YOU first

# టాటా కార్డ్స్ - అతి ముఖ్యమైన నిబంధనలు మరియు షరతులు

1. *ఫీజు మరియు ఛార్జీలు

A. వార్షిక ఫీజు & పునరుద్ధరణ ఫీజు

టాటా క్రెడిట్ కార్డ్స్‌పై (టాటా కార్డ్స్) వర్తించే వార్షిక ఫీజు మరియు పునరుద్ధరణ ఫీజులు ఉన్నాయి. వార్షిక రుసుము ఒకే-సారి ఛార్జీ చేయబడుతుంది మరియు పునరుద్ధరణ రుసుము ప్రతి సంవత్సరం ఛార్జీ చేయబడుతుంది. ఈ ఫీజు కార్డుదారుని నుంచి కార్డుదారునికి మరియు వివిధ కార్డ్ రకాలను బట్టి మారవచ్చు. క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో కార్డుదారునికి ఇవి తెలియజేయబడతాయి. వర్తించే విధంగా, ఈ ఫీజులు, నేరుగా కార్డుదారుని ఖాతాకు ఛార్జీ చేయబడతాయి మరియు ఆ ఛార్జీ విధించబడిన నెల యొక్క కార్డ్ స్టేట్‌మెంట్‌లో బిల్ చేయబడుతుంది. ప్రాథమిక కార్డుదారునికి మంజూరు చేయబడిన అదనపు కార్డ్‌లకు వేరే ఫీజు ఉండవచ్చు.

B. నగదు అడ్వాన్స్ ఫీజు

కార్డుదారు అత్యవసర సందర్భంలో జాతీయ /అంతర్జాతీయ ఏటిఎంల నుండి నగదును పొందడానికి కార్డ్‌ను ఉపయోగించవచ్చు. ఆ విధంగా చేసే అన్ని విత్‌డ్రాయల్‌లపై ఒక లావాదేవీ ఫీజు విధించబడుతుంది మరియు తదుపరి స్టేట్‌మెంట్‌లో కార్డుదారునికి బిల్ చేయబడుతుంది. జాతీయ ఏటిఎమ్‌లలో2.5% లేదా రూ.500లో ఏది ఎక్కువైతే అది మరియు అంతర్జాతీయ ఏటిఎమ్‌లలో 2.5% లేదా రూ.500లలో ఏది ఎక్కువైతే అది లావాదేవీ ఫీజుగా విధించబడుతుంది. ఎస్‌బిఐ కార్డ్స్ & పేమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్) అభీష్టానుసారం లావాదేవీ ఫీజు మారవచ్చు. అలాగే నగదు అడ్వాన్సులు అన్నీ విత్‌డ్రాయల్ తేదీ నుండి పూర్తిగా చెల్లింపు చేసే తేదీ వరకు రివాల్వింగ్ క్రెడిట్‌పై విధించే ఛార్జీలకు సమానమైన మొత్తంలో ఫైనాన్స్ ఛార్జీని (దయచేసి ఛార్జీల షెడ్యూల్‌ను చూడండి) కలిగి ఉంటాయి.

C. నగదు చెల్లింపు ఫీజు

కార్డ్‌హోల్డర్, ఎంపిక చేయబడిన ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచీలలో దేనికైనా వెళ్ళి క్రెడిట్ కార్డ్ నంబర్ మరియు చెల్లిస్తున్న మొత్తాన్ని పే-ఇన్ స్లిప్‌లో పేర్కొని బ్రాంచ్ కౌంటర్ వద్ద ఆ మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్ బకాయిలను చెల్లించవచ్చు. ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్ బకాయిలను చెల్లించిన వెంటనే, చెల్లించిన మొత్తానికి పేమెంట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ రశీదు అందించబడుతుంది. రూ. 250 + వర్తించే అన్ని ఛార్జీలతో ఈ సేవ లభిస్తుంది.

D. ఛార్జీలు

i. సమయానుగుణంగా వర్తించే అవకాశం ఉన్న ఛార్జీలు మరియు ఫీజులు కార్డుదారునికి ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ ద్వారా అందించబడే నిర్దిష్ట సేవల కోసం లేదా కార్డుదారుని ఖాతాకు సంబంధించి వారు పాల్పడిన డిఫాల్ట్‌ల కోసం కార్డుదారులు చెల్లించాల

ii కార్డుదారులకు తగువిధంగా తెలియపరిచిన తర్వాత, సముచితమని భావించే రీతిలో సమయానుగుణంగా ఏవైనా కొత్త ఛార్జీలు లేదా ఫీజును సవరించడానికి లేదా ఏవైనా కొత్త ఛార్జీలు లేదా ఫీజును ప్రవేశపెట్టడానికి ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ హక్కును కలిగి ఉంటుంది.

E. వడ్డీ రహిత గ్రేస్ పీరియడ్

వ్యాపారి చేసే క్లెయిమ్‌ల సమర్పణకు లోబడి వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధి 20 నుండి మొదలుకుని 50 రోజుల పరిధిలో ఉండవచ్చు. అయితే, మునుపటి నెల బ్యాలెన్స్‌ను పూర్తిగా చెల్లించని లేదా ఏదైనా ఏటిఎమ్ నుంచి కార్డుదారు నగదు విత్‌డ్రా చేసుకుని ఉన్న పక్షంలో ఇది వర్తించదు.

F. ఫైనాన్స్ ఛార్జీలు (సర్వీస్ ఛార్జీలు)

కార్డుదారు తన బ్యాలెన్స్‌ను పూర్తిగా చెల్లించకూడదని ఎంచుకునే పక్షంలో లావాదేవీ జరిగిన తేదీ నుండి చెల్లించని ఈఎమ్ఐ వాయిదాలతో సహా అన్ని లావాదేవీలపై, అలాగే కార్డుదారు తీసుకున్న అన్ని నగదు అడ్వాన్స్‌లను తిరిగి చెల్లించే వరకు వాటిపై నెలవారీ వడ్డీ రేటు చొప్పున ఫైనాన్స్ ఛార్జీలను చెల్లించవలసి ఉంటుంది.

చెల్లింపు గడువు తేదీ(PDD) ముందే కార్డుదారుడు మొత్తం చెల్లించవలసిన సొమ్మును (TAD) పాక్షికంగా చెల్లించినా లేదా అస్సలు చెల్లించకపోయినా; అనగా మునుపటి నెలల నుండి చెల్లించాల్సిన బకాయి మొత్తం ఉండి, ప్రస్తుత నెలలో చెల్లించాల్సిన గడువు తేదీకి ముందే బకాయి ఉన్న మొత్తం సొమ్మును పూర్తిగా చెల్లించినప్పుడు, చెల్లింపు తేదీ వరకు ముగింపు బ్యాలెన్స్‌పై ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి.

ఫైనాన్స్ ఛార్జీల ప్రస్తుత రేటు గరిష్టంగా లావాదేవీ తేదీ నుండి నెలకు 3.50% [ఏడాదికి 42%] ప్రకారం ఉంటుంది, అలాగే ఎస్‌బిఐ కార్డ్ & పేమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్) అభీష్టానుసారం మారుతుంది.

ఫైనాన్స్ ఛార్జీలు, చెల్లించవలసి ఉంటే, వర్తించే పన్నుల విధింపుకు లోబడి ఉంటాయి మరియు కార్డుకు సంబంధించిన బకాయిలను పూర్తిగా చెల్లించే వరకు కార్డుదారుని ఖాతా నుండి డెబిట్ చేయబడతాయి. కార్డు దారుడు తన బకాయిలను చెల్లింపు గడువు తేదీలోపు పూర్తిగా చెల్లించకూడదని ఎంచుకున్న సందర్భంలో అన్ని లావాదేవీలపై విధించే కనీస ఫైనాన్స్ ఛార్జీ విధించబడుతుంది, మరియు కార్డు దారుడు తీసుకున్న మొత్తం నగదు అడ్వాన్సులకు ఒక్కొక్కదానికి రూ.25 చొప్పున వర్తించే పన్ను

a. నగదు అడ్వాన్సులపై ఫైనాన్స్ ఛార్జీలు అనేవి లావాదేవీ తేదీ నుండి చెల్లింపు పూర్తిగా చేసేటంతవరకు వర్తిస్తాయి.

ఉదాహరణ 1 – కార్డ్ స్టేట్‌మెంట్ తేది – ప్రతి నెల 15వ తేది.

16 జూన్ 2019 – 15 జులై 2019 మధ్య జరిగిన లావాదేవీ

1. రూ. 5000 రిటైల్ కొనుగోలు – 20 జులై 2019 తేదీన
2. నగదు విత్‌డ్రాయల్ రూ. 7000 – 10 జులై 2019 తేదీన

15 జూన్ 2019 స్టేట్‌మెంట్ నులో మునుపటి బ్యాలెన్స్ ఏదీ క్యారీ ఫార్వార్డ్ చేయబడలేదని అనుకుంటే, రూ. 7,000 నగదు ఉపసంహారణపై వర్తించే రేటు ప్రకారం 5 రోజుల ఫైనాన్స్

ఛార్జీలతో పాటుగా రూ. 12,000 లావాదేవీలను చూపుతున్న 15వ తేదీ జూలై స్టేట్‌మెంట్‌ను కార్డుదారుడు పొందుతాడు. పూర్తి మొత్తం లేదా బకాయి ఉన్న కనీస మొత్తం మధ్యలో దేని కోసమైనా కార్డుదారుడు 5 ఆగస్టు 2019, అనగా స్టేట్‌మెంట్ తేదీ నుండి 20 రోజులలోపుగా బాకీ ఉన్న మొత్తానికి ప్రతిగా చెల్లింపు చేయవలసి ఉంటుంది. మీ క్రెడిట్ కార్డు బకాయిల నిమిత్తం చేసిన ఏ చెల్లింపు అయినా, మొదటగా మీ కనీస బకాయి మొత్తం (ఇందులో అన్ని వర్తించే పన్నులు, రుణం ప్లాన్‌లపై ఈఎమ్ఐ+మొత్తం బకాయిలో 5%), ఫీజు మరియు ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే) నిమిత్తం, ఆ తర్వాత బ్యాలెన్స్ బదిలీ బ్యాలెన్స్ (ఏదైనా ఉంటే), రిటైల్ బ్యాలెన్స్ (ఏదైనా ఉంటే) నిమిత్తం క్లియర్ చేయబడుతుంది మరియు చివరికి మీ నగదు బ్యాలెన్స్ (ఏదైనా ఉంటే) నిమిత్తం సర్దుబాటు చేయబడుతుందని దయచేసి గమనించండి. లావాదేవీ తేదీ నుండి ఫైనాన్స్ ఛార్జీ విధించబడే వడ్డీ-యేతర బకాయి రిటైల్ బ్యాలెన్స్ విషయంలో తప్ప మునుపటి స్టేట్‌మెంట్ తేదీ నుండి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి.

స్టేట్‌మెంట్ బకాయిలో ఎలాంటి నగదు బ్యాలెన్స్ లేకుండా, మునుపటి స్టేట్‌మెంట్ నుంచి క్యారీ ఫార్వార్డ్ చేయని, అలాగే చెల్లింపు గడువు తేదీలోపు పూర్తిగా స్టేట్‌మెంట్ తేదీ నాటికి ఉన్న రిటైల్ బ్యాలెన్స్ బకాయిని చెల్లించిన పక్షంలో, అటువంటి బ్యాలెన్సులపై ఎటువంటి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడవు.

ఉదాహరణ 2 – కార్డ్ స్టేట్‌మెంట్ తేదీ – ప్రతి నెల 2వ తేది.

3 జన 2019 – 2 ఫిబ్ర 2019 మధ్య జరిగిన లావాదేవీ

1. రూ.10000 రిటైల్ కొనుగోలు – 5 జన 2019 తేదీన
2. రూ.30000 ఆన్‌లైన్ కొనుగోలు – 15 జన 2019 తేదీన

2 జన 2019 స్టేట్‌మెంట్ లో మునుపటి బ్యాలెన్స్ ఏదీ క్యారీ ఫార్వార్డ్ చేయబడలేదని అనుకుంటే, కార్డుదారు రూ. 40,000 లావాదేవీలను చూపుతున్న తన 2 ఫిబ్రవరి స్టేట్‌మెంట్‌ను పొందుతాడు. పూర్తి మొత్తం లేదా బకాయి ఉన్న కనీస మొత్తం మధ్యలో దేని కోసమైనా కార్డుదారు 22 ఫిబ్రవరి 2019, అనగా స్టేట్‌మెంట్ తేదీ నుండి 20 రోజులలోపు బాకీ ఉన్న మొత్తానికి ప్రతిగా చెల్లింపు చేయవలసి ఉంటుంది. స్టేట్‌మెంట్ బకాయిలో ఎలాంటి నగదు బ్యాలెన్స్ లేకుండా, మునుపటి స్టేట్‌మెంట్ నుంచి క్యారీ ఫార్వార్డ్ చేయని, అలాగే చెల్లింపు గడువు తేదీలోపు పూర్తిగా స్టేట్‌మెంట్ తేదీ నాటికి ఉన్న రిటైల్ బ్యాలెన్స్ బకాయిని చెల్లించిన పక్షంలో, అటువంటి బ్యాలెన్సులపై ఎటువంటి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడవు.

**ప్రతి నెల కనీస చెల్లింపు మాత్రమే చేయడం వలన మీ బకాయి మొత్తంపై ఉత్తరపద వడ్డీ చెల్లింపుతో పాటుగా పునఃచెల్లింపు ప్రక్రియ ఏళ్ల తరబడి సాగుతుంది.**

ఉదా. రూ. 5000 లావాదేవీకి సంబంధించి, ప్రతినెలా కనీస చెల్లింపు మొత్తం (ప్రతినెలా రూ. 200 కనీస మొత్తానికి లోబడి) చెల్లిస్తూ ఉంటే, బకాయి మొత్తాన్ని పూర్తిగా తిరిగి చెల్లించేందుకు 44 నెలల వరకు సమయం పట్టవచ్చు.

ఉదాహరణ 3 - కార్డ్ స్టేట్‌మెంట్ తేది - ప్రతి నెల 2వ తేది

3 మార్చి 2019 – 2 ఏప్రిల్ 2019 మధ్య జరిగిన లావాదేవీ

(1) వార్షిక ఫీజు రూ. 500 - 5 మార్చి 2019 తేదీన

(2) రూ. 90 వర్తించే పన్నులు - 5 మార్చి 2019 తేదీన
(3) ఆన్‌లైన్ కొనుగోలు. రూ. 6000 – 15 మార్చి 2019 తేదీన

2 మార్చి 2019 స్టేట్‌మెంట్ లో మునుపటి బ్యాలెన్స్ ఏదీ క్యారీ ఫార్వార్డ్ చేయబడలేదని అనుకుంటే, కార్డుదారు రూ. 6,590 లావాదేవీలను చూపుతున్న తన 2 ఏప్రిల్ స్టేట్‌మెంట్‌ను పొందుతాడు, పూర్తి మొత్తం లేదా బకాయి ఉన్న కనీస మొత్తం మధ్యలో దేని కోసమైనా కార్డుదారు 22 ఏప్రిల్ 2019, అనగా స్టేట్‌మెంట్ తేదీ నుండి 20 రోజులలోపు బాకీ ఉన్న మొత్తానికి ప్రతిగా చెల్లింపు చేయవలసి ఉంటుంది

కార్డుదారు సమీప దశాంశ బిందువుకు రౌండ్ ఆఫ్ చేయబడిన కనీస బాకీ మొత్తం రూ. 415 (మొత్తం బకాయిలో 5%) + వర్తించే పన్నులను 22 ఏప్రిల్ 2019 నాడు చెల్లించారని అనుకుంటే, ఫైనాన్స్ ఛార్జీలు అమలులో ఉన్న రేటు ప్రకారం విధించబడతాయి మరియు మొత్తం బకాయికి జోడించబడతాయి. నెలకు 3.50% సమర్థవంతమైన రేటును పరిగణనలోకి తీసుకుంటూ, ఫైనాన్స్ ఛార్జీ లెక్కింపు క్రింది విధంగా చేయబడుతుంది:

రూ. 500 బ్యాలెన్స్‌పై (5 మార్చి నుండి 22 ఏప్రిల్) 49 రోజుల కోసం:
(3.50*12)*(49/365)*500/100= రూ. 28.19
వర్తించే రూ. 90 పన్నులపై (5 మార్చి నుండి 22 ఏప్రిల్) 49 రోజుల కోసం:
(3.50*12)*(49/365)*90/100= రూ. 5.07
రూ. 6000 బ్యాలెన్స్‌పై (15 మార్చి నుండి 22 ఏప్రిల్) 39 రోజుల కోసం:
(3.50*12)*(39/365)*6000/100= రూ. 269.26
రూ. 6,175 బ్యాలెన్స్‌పై (22 ఏప్రిల్ నుండి 2 మే) 10 రోజుల కోసం:
(3.50*12)*(10/365)*6,175/100= రూ. 71.05
మొత్తం ఛార్జీ చేయబడిన వడ్డీ = రూ. 373.57

3 ఏప్రిల్ 2019 – 2 మే 2019 మధ్య వ్యవధిలో కార్డుదారు ఎలాంటి లావాదేవీలు చేయలేదని అనుకుంటూ, 2 మే తేదీ నాటి స్టేట్‌మెంట్‌లో చెల్లించాల్సిన మొత్తం రూపంలో బకాయి ఉన్న కొనుగోలు మొత్తం, వడ్డీ ఛార్జీలు, ఫీజు మరియు ఛార్జీలు, ఏవైనా ఉంటే మరియు వర్తించే పన్నులు చూపబడతాయి.

కార్డుదారుడు ప్రతి నెల కనీస బాకీ మొత్తం (5%) చెల్లింపు చేస్తూ, వడ్డీ మొత్తాన్ని కూడా చెల్లిస్తూ ఉంటే, అతను చెల్లించవలసిన బకాయి మొత్తాన్ని 20 నెలల్లో (100%/ 5%-20) పూర్తి చేస్తారు.

చెల్లింపు గడువు తేదీ(PDD) ముందే కార్డుదారుడు మొత్తం చెల్లించవలసిన సొమ్మును (TAD) పాక్షికంగా చెల్లించినా లేదా అస్సలు చెల్లించకపోయినా; అనగా మునుపటి నెలల నుండి చెల్లించాల్సిన బకాయి మొత్తం ఉండి, ప్రస్తుత నెలలో చెల్లించాల్సిన గడువు తేదీకి ముందే బకాయి ఉన్న మొత్తం సొమ్మును పూర్తిగా చెల్లించినప్పుడు, చెల్లింపు తేదీ వరకు ముగింపు బ్యాలెన్స్‌పై ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి.

ఉదాహరణ 4: కార్డ్ స్టేట్‌మెంట్ తేదీ – ప్రతి నెలా 2వ తేదీ.
3 డిసెం 2018 – 2 జన 2019 మధ్య జరిగిన లావాదేవీలు

1) రూ. 500 రీటైల్ కొనుగోలు – 15 డిసెం 2018 తేదీన
2) రూ.600 ఆన్‌లైన్ కొనుగోలు – 20 డిసెం 2018 తేదీన
2 డిసెంబర్ 2018 స్టేట్‌మెంట్ లో మునుపటి బ్యాలెన్స్ ఏదీ క్యారీ ఫార్వార్డ్ చేయబడలేదని అనుకుంటే, కార్డుదారు రూ. 1100 లావాదేవీలను చూపుతున్న తన 2 జనవరి స్టేట్ మెంట్‌ను పొందుతాడు. బకాయి ఉన్న మొత్తం సొమ్ము రూ. 1100. పూర్తి మొత్తం లేదా బకాయి ఉన్న కనీస మొత్తం మధ్యలో దేని కోసమైనా కార్డుదారు 22 జనవరి 2019, అనగా స్టేట్‌మెంట్ తేదీ నుండి 20 రోజులలోపు బాకీ ఉన్న మొత్తానికి ప్రతిగా చెల్లింపు చేయవలసి ఉంటుంది.
కార్డుదారుడు 22 జనవరి 2019 నాడు రూ. 500 ల పాక్షికంగా చెల్లింపు చేసారని అనుకుంటే, ఫైనాన్స్ ఛార్జీలు అమలులో ఉన్న రేటు ప్రకారం విధించబడతాయి మరియు మొత్తం బకాయికి జోడించబడతాయి. నెలకు 3.50% సమర్థవంతమైన రేటును పరిగణనలోకి తీసుకుంటూ, ఫైనాన్స్ ఛార్జీ లెక్కింపు క్రింది విధంగా చేయబడుతుంది
రూ. 500 బ్యాలెన్స్‌పై (15 డిసెంబర్ నుండి 22 జనవరి) 39 రోజుల కోసం:
(3.50*12) * (39/365) *500/100 = రూ. 22.43
రూ. 600 బ్యాలెన్స్‌పై (20 డిసెంబర్ నుండి 22 జనవరి) 34 రోజుల కోసం:
(3.50*12) * (34/365) *600/100 = రూ. 23.47
రూ. 600 బ్యాలెన్స్‌పై (22 జనవరి నుండి 2 ఫిబ్రవరి) 10 రోజుల
(3.50*12) * (10/365) *600/100 = రూ. 6.90
ఛార్జీ చేయబడిన మొత్తం వడ్డీ = రూ. 52.80
3 ఫిబ్ర 2019 – 2 మార్చి 2019 మధ్య జరిగిన లావాదేవీలు
1) ప్రారంభ బ్యాలెన్స్ రూ. 652.80 – 3 ఫిబ్ర 2019 తేదీన
2) రూ. 1000 రీటైల్ కొనుగోలు – 5 ఫిబ్ర 2019 తేదీన
3) రూ. 3000 ఆన్‌లైన్ కొనుగోలు – 15 ఫిబ్ర 2019 తేదీన
2 ఫిబ్రవరి 2019 స్టేట్‌మెంట్ లో మునుపటి బ్యాలెన్స్ రూ. 652.80 క్యారీ ఫార్వార్డ్ చేయబడినట్లు అనుకుంటే, కార్డుదారు పూర్తి మొత్తం లేదా బకాయి ఉన్న కనీస మొత్తం మధ్యలో దేని కోసమైనా 22 ఫిబ్రవరి 2019, అనగా స్టేట్‌మెంట్ తేదీ నుండి 20 రోజులలోపు బాకీ ఉన్న మొత్తానికి ప్రతిగా చెల్లింపు చేయవలసి ఉంటుంది.
కార్డుదారుడు 15 ఫిబ్రవరి నాటికి, అనగా చెల్లింపు గడువు తేదీలోపు పూర్తి చెల్లింపు చేసారని అనుకుంటే, నెలకు 3.50% సమర్థవంతమైన రేటును పరిగణనలోకి తీసుకుంటూ, ఫైనాన్స్ ఛార్జీ లెక్కింపు క్రింది విధంగా చేయబడుతుంది:
రూ. 652.80 బ్యాలెన్స్‌పై (3 ఫిబ్ర – 15 ఫిబ్ర) 12 రోజుల కోసం:
(3.50*12) *(12/365) * 652.80/100 = రూ. 9.01
ఛార్జీ చేయబడిన మొత్తం వడ్డీ = రూ. 9.01
2 మార్చి తేదీ నాటి స్టేట్‌మెంట్‌లో బకాయి ఉన్న మొత్తం సొమ్ము రూపంలో బకాయి ఉన్న కొనుగోలు మొత్తం, వడ్డీ ఛార్జీలు, ఫీజు మరియు ఛార్జీలు అవైనా ఉంటే, అలాగే అన్ని వర్తించే పన్నులు చూపబడతాయి.

**G. ఆలస్య చెల్లింపు ఛార్జీలు**

**గడువు తేదీలోగా కనీస బకాయి మొత్తాన్ని కూడా చెల్లించలేకపోతే ఆలస్య చెల్లింపు ఛార్జీలు వర్తిస్తాయి.**

**బాకీ మొత్తం రూ.0-రూ.500 వరకు ఉంటే ఏమీ ఉండదు (నిల్)**

**బాకీ మొత్తం రూ.500 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా రూ.1000 ఉంటే రూ.400;**

**బాకీ మొత్తం రూ.1000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా రూ.10,000 ఉంటే రూ.750;**

**బాకీ మొత్తం రూ.10,000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా రూ.25,000 ఉంటే రూ.950;**

**బాకీ మొత్తం రూ.25,000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా 50,000 ఉంటే రూ.1,100;**

**బాకీ మొత్తం రూ.50,000 కంటే ఎక్కువ ఉంటే రూ.1,300;**

**రెండు వరుస నెలల్లో చెల్లించాల్సిన కనీస మొత్తం (MAD) చెల్లింపును గడువు తేదీనాటికి చెల్లించకపోతే రూ. 100 అదనపు ఆలస్య చెల్లింపు ఫీజు విధించబడుతుంది. MADను చెల్లించే వరకు ప్రతి పేమెంట్ సైకిల్‌లో ఈ ఛార్జీ విధింపు కొనసాగుతూనే ఉంటుంది.**

ఉదాహరణ 1 – కార్డ్ స్టేట్‌మెంట్ తేదీ – ప్రతి నెలా 2వ తేదీ.

2016 జనవరి 3వ తేదీ – 2016 ఫిబ్రవరీ 2వ తేదీ వరకు చేసిన లావాదేవీలు

**1.** రూ.5000కి రీటైల్ కొనుగోలు – 2016 జనవరి 5 తేదీన

**2.** రూ. 5000కి ఆన్‌లైన్ కొనుగోలు – 2016 జనవరి 15 తేదీన

2016 జనవరి 2వ తేదీ స్టేట్‌మెంట్ లో మునుపటి బ్యాలెన్స్ ఏదీ క్యారీ ఫార్వార్డ్ చేయనట్లు అంచనా వేస్తూ, కార్డుదారు రూ. 10,000 లావాదేవీలు చేసినట్లు అతనికి ఫిబ్రవరీ 2వ తేదీ స్టేట్‌మెంట్‌లో చూపబడుతుంది. కార్డుదారు 2016 ఫిబ్రవరీ 22వ తేదీ లోపల బాకీ మొత్తం లేదా కనిష్ట మొత్తం కంటే ఎక్కువ చెల్లించాలి. అంటే స్టేట్ మెంట్ తేదీ నుండి 20 రోజుల లోపల చెల్లించాలి.

2016 ఫిబ్రవరి 22వ తేదీ లోపల కార్డుదారుడు కనిష్ట మొత్తం లేదా అంతకంటే ఎక్కువ చెల్లించకపోతే, అతనికి రూ.750 ఆలస్య చెల్లింపు ఛార్జీ విధించబడుతుంది (రూ.1000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా 10,000 ఉంటే రూ.750).

ఉదాహరణ 2 – కార్డు స్టేట్‌మెంట్ తేదీ – ప్రతి నెలా 2వ తేదీ.

2016 ఫిబ్రవరీ 3వ తేదీ – 2016 మార్చి 2వ తేదీ మధ్య చేసిన లావాదేవీలు

1. రూ. 2000కి రీటైల్ కొనుగోలు – 2016 ఫిబ్రవరీ 8 తేదీన
2. రూ. 2500కి ఆన్‌లైన్ కొనుగోలు – 2016 ఫిబ్రవరీ 19 తేదీన

2016 ఫిబ్రవరి 2వ తేదీ స్టేట్‌మెంట్ లో మునుపటి బ్యాలెన్స్ ఏదీ క్యారీ ఫార్వార్డ్ చేయనట్లు అంచనా వేస్తూ, కార్డుదారు రూ. 4,500 లావాదేవీలు చేసినట్లు అతనికి మార్చి 2వ తేదీ స్టేట్‌మెంట్‌లో చూపబడుతుంది. కార్డుదారు 2016 మార్చి 22వ తేదీ లోపల బాకీ మొత్తం లేదా కనిష్ట మొత్తం కంటే ఎక్కువ చెల్లించాలి. అంటే స్టేట్ మెంట్ తేదీ నుండి 20 రోజుల లోపల చెల్లించాలి.

2016 మార్చి 22వ తేదీ లోపల కార్డుదారు ఎలాంటి చెల్లింపు చేయకపోతే అతనికి రూ.750 ఆలస్య చెల్లింపు ఛార్జీ విధించబడుతుంది (రూ.1000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా 10,000 ఉంటే రూ.750).

H. పరిమితి మీరిన (ఓవర్లిమిట్) ఫీజు -

సేవా సంకేతంగా, క్రెడిట్ పరిమితిని మించి కార్డుదారు ప్రయత్నించే కొన్ని లావాదేవీలను టాటా కార్డ్స్ ఆమోదించవచ్చు, చెల్లించవలసిన బాకీ మొత్తం క్రెడిట్ పరిమితిని మించితే, పరిమితికి మించి ఉపయోగించిన మొత్తంపై 2.5% లేదా రూ. 600లో ఏది ఎక్కువగా ఉంటే ఆ మొత్తం ఓవర్ లిమిట్ ఫీజుగా విధించబడుతుందని దయచేసి గమనించండి. ఫీజు మరియు/లేదా వడ్డీ ఛార్జీల కారణంగా పరిమితి-మీరిన స్టేటస్ కూడా వర్తింపజేయబడవచ్చు.

I. చెల్లింపు నిరాదరణ (డిజానర్) ఫీజు

చెల్లింపు నిరాదరణ సందర్భంలో, రూ. 500 కనీసపు ఛార్జీలకు లోబడి, చెల్లించవలసిన మొత్తంలో 2% చెల్లింపు నిరాదరణ ఫీజుగా కార్డుదారు నుంచి ఛార్జీ చేయబడుతుంది.

J. ఇతర ఛార్జీలు:

- కార్డు భర్తీ (రీప్లేస్‌మెంట్) ఫీజు: రూ. 100 - రూ. 250 (ఆరం కోసం రూ. 1,500/-)
- చెక్ చెల్లింపు ఫీజు: రూ. 100
- స్టేట్‌మెంట్ తిరిగి పొందే (రిట్రీవల్) ఫీజు: 2 నెలల కంటే పాత స్టేట్‌మెంట్‌లకు ప్రతి స్టేట్ మెంట్‌కు రూ. 100/-
- విదేశీ కరెన్సీ లావాదేవీ ఫీజు : 3.5% (ఎలైట్ & ఆరమ్ మినహా మిగిలిన అన్ని కార్డులకు) మరియు 1.99%(ఎలైట్ & ఆరమ్ కార్డ్‌హోల్డర్‌లకు మాత్రమే)
  విదేశీ కరెన్సీ లావాదేవీని ఐఎన్ఆర్‌లోకి మార్చేందుకు వర్తించే మారకపు రేటు టాటా కార్డ్‌తో అట్టి లావాదేవీని సెటిల్ చేసిన రోజున సందర్భాన్ని బట్టి వీసా/ మాస్టర్ కార్డ్‌లు విధించే మారక రేటుల ఆధారంగా నిర్ణయించబడుతుంది, ఇది లావాదేవీ జరిగిన తేదీన జరిగి ఉండకపోవచ్చు. వీసా / మాస్టర్‌కార్డ్ ద్వారా పంచుకోబడినటువంటి ఐఎన్ఆర్‌లోకి మార్చిన మొత్తంపై విదేశీ కరెన్సీ లావాదేవీ ఫీజు వర్తింపజేయబడుతుంది. 01 డిసెంబర్ 2021 నుండి, రీఫండ్ లావాదేవీలపై విదేశీ కరెన్సీ లావాదేవీ ఫీజు కూడా విధించబడుతుంది.
- డైనమిక్ & స్టాటిక్ కరెన్సీ మార్పిడి మార్కప్ ఫీజు: 3.50% (ఎలైట్ & ఆరమ్ మినహా మిగిలిన అన్ని కార్డ్‌లకు) మరియు 1.99% (ఎలైట్ & ఆరమ్ కార్డ్‌హోల్డర్ లకు మాత్రమే) (రూ.1000 లేదా అంతకంటే ఎక్కువ విలువ కల లావాదేవీలపై మాత్రమే) అంతర్జాతీయ స్థానంలో లేదా విదేశాలలో రిజిస్టర్ చేసుకుని భారతదేశంలో వ్యాపారం చేస్తున్న వ్యాపారుల వద్ద భారత కరెన్సీలో చేసిన లావాదేవీలు మొత్తం. 01 డిసెంబర్ 2021 నుండి, రీఫండ్ లావాదేవీలపై డైనమిక్ & స్టాటిక్ కరెన్సీ మార్పిడి మార్కప్ ఫీజు కూడా విధించబడుతుంది
- రివార్డుల రిడంప్షన్ ఫీజు: రూ. 99 (బహుమతులు, స్టేట్‌మెంట్ క్రెడిట్ మరియు నిర్ధిష్ట వోచర్‌లపై మాత్రమే)

K. బకాయి ఫైనాన్స్ ఛార్జీలు

12-నెలల వ్యవధిలో రెండు సార్లు గడువు తేదీ నాటికి చెల్లించాల్సిన కనీస

మొత్తాన్ని చెల్లించలhకపోతే కార్డ్‌హోల్డర్‌లకు నెలకు 3.65% (సంవత్సరానికి 43.8) వడ్డీ విధించబడుతుంది. సవరించబడిన ఈ రేటు మళ్లీ రిన్యూ అయ్యేంత వరకు 12 నెలల వ్యవధికి అమలులో ఉంటుంది. చెల్లించాల్సిన కనీస మొత్తం లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని వచ్చే 12 నెలల వ్యవధిలో 11 సార్లు గడువు తేదీ లోగా చెల్లించినప్పుడు, విధించబడిన వడ్డీ రేటు స్థానంలో ఇదివరకటి అసలు రేటు అమలులోనికి వస్తుంది. ఈ మార్పు శౌర్య SBI కార్డ్ మినహా అన్‌సెక్యూర్డ్ రిటైల్ కార్డ్‌లకు మాత్రమే వర్తించబడుతుంది.

వడ్డీని ఎలా లెక్కిస్తారో క్రింది ఉదాహరణలు వివరిస్తాయి: గత 12 నెలల వ్యవధిలో రెండు సార్లు గడువు తేదీ లోగా చెల్లించాల్సిన కనీస మొత్తాన్ని చెల్లించలేదు అనుకుందాం. ఆ ప్రకారం, వడ్డీ రేటు సాధారణం రేటు 3.50% p.m. (42% APR) నుండి చెల్లించడం తప్పిన సందర్భంలో 3.65% p.m. (43.8% APR)కు మార్పు చెందుతుంది. గత బకాయిలన్నీ పూర్తిగా చెల్లించబడ్డాయి, కార్డ్ ఖాతాలో ఏ ఔట్ స్టాండింగ్ బకాయి లేదు.

ఉదాహరణ 1:

స్టేట్‌మెంట్ తేదీ: మే 1, 2022, గడువు తేదీ: మే 21, 2022

20 ఏప్రిల్, 2022న జరిగిన రిటెయిల్ కొనుగోలు రూ.5,000

25 ఏప్రిల్, 2022న జరిగిన రిటెయిల్ కొనుగోలు రూ.10,000

మే 1వ తేదీన చెల్లించాల్సిన మొత్తం బకాయి (TAD) రూ.15,000 మరియు చెల్లించాల్సిన కనీస మొత్తం (MAD) రూ. 750తో స్టేట్‌మెంట్ జనరేట్ అయ్యింది.

పేమెంట్ గడువు తేదీ మే 21, 2022గా పేర్కొనబడింది

మే 29, 2022న జరిగిన రిటైల్ కొనుగోలు రూ. 2000

వర్తించే రేటు 3.65% p.mను పరిగణన లోనికి తీసుకుని., జూన్ 1, 2022న జనరేట్ అయ్యే స్టేట్‌మెంట్‌లో వచ్చే వడ్డీ ఛార్జీ గణన ఈ క్రింది విధంగా ఉంటుంది:

రూ. 5,000 రిటైల్ కొనుగోలుపై 12 రోజులకు (ఏప్రిల్ 20 నుండి మే 1 వరకు):

(3.65*12)*(12/365)*5000/100 = రూ.72

రూ. 10,000 రిటైల్ కొనుగోలుపై 7 రోజులకు (ఏప్రిల్ 25 నుండి మే 1 వరకు):

(3.65*12)*(7/365)*10000/100 = రూ.84

మొత్తం బకాయి రూ.15,000పై 31 రోజులకు (మే 2 నుండి జూన్ 1 వరకు):

(3.65*12)*(31/365)*15000/100 = రూ.558

రూ. 2,000 రిటైల్ కొనుగోలుపై 4 రోజులకు (మే 29 నుండి జూన్ 1 వరకు):

(3.65*12)*(4/365)*2000/100 = రూ.9.6

ఈ విధంగా, జూన్ 1, 2022న విధించబడే మొత్తం వడ్డీ రూ. 723.60 మరియు వర్తించే పన్నులు ( ఇక్కడ ఆలస్య చెల్లింపు ఛార్జీలు కూడా వర్తిస్తాయి).

ఉదాహరణ 2:

స్టేట్‌మెంట్ తేదీ: మార్చి 2, 2022, గడువు తేదీ: 22 మార్చి, 2022

కార్డ్ స్టేట్‌మెంట్ తేదీ – ప్రతి నెల 2వ తారీఖు.

మార్చి 3, 2022 – ఏప్రిల్ 2, 2022 మధ్యలో లావాదేవీలు జరిగింది

మార్చి 5, 2022న రూ. 500 వార్షిక ఫీజు
మార్చి 5, 2022న రూ. 90 వర్తించే పన్నులు
మార్చి 15, 2022న రూ. 6000 ఆన్‌లైన్ కొనుగోలు
ఏప్రిల్ 2వ తేదీన చెల్లించాల్సిన మొత్తం బకాయి (TAD) రూ.6,950 మరియు చెల్లించాల్సిన కనీస మొత్తం (MAD) రూ 415తో స్టేట్‌మెంట్ జనరేట్ అయ్యింది.
పేమెంట్ గడువు తేదీ ఏప్రిల్ 22, 2022గా పేర్కొనబడింది
కార్డుదారుడు చెల్లించాల్సిన కనీస మొత్తం రూ. 415ను, ఏప్రిల్ 22, 2022న చెల్లించారని అనుకోండి, ఇది సమీప దశాంశ స్థానానికి రౌండాఫ్ చేయబడిన తర్వాత మీగిలిన మొత్తంపై అమలులో ఉన్న రేటుతో వడ్డీ లెక్కించబడి మొత్తం ఔట్‌స్టాండింగ్ కు కలుపబడుతుంది.
వర్తించే రేటు 3.65% p.m  ను పరిగణనలోనికి తీసుకుని., మే 2, 2022న జనరేట్ అయ్యే స్టేట్‌మెంట్‌లో వచ్చే వడ్డీ ఛార్జీ గణన ఈ క్రింది విధంగా ఉంటుంది:
రూ. 500 బ్యాలెన్స్‌పై 49 రోజులకు (మార్చి 5 నుండి ఏప్రిల్ 22వరకు):
(3.65*12)*(49/365)*500/100= రూ. 29.4
రూ. 90 వర్తించే పన్నులు 49 రోజులకు (మార్చి 5 నుండి ఏప్రిల్ 22వరకు):
(3.65*12)*(49/365)*90/100= రూ.5.29
రూ. 6000 బ్యాలెన్స్‌పై 39 రోజులకు (మార్చి 15 నుండి ఏప్రిల్ 22వరకు):
(3.65*12)*(39/365)*6000/100= రూ. 280.8
రూ. 6,175 బ్యాలెన్స్‌పై 10 రోజులకు (ఏప్రిల్ 22 నుండి మే 2వరకు):
(3.65*12)*(10/365)*6175/100= రూ. 74.1
ఈ విధంగా, మే 2, 2022న విధించబడే మొత్తం వడ్డీ రూ. 389.59 మరియు వర్తించే పన్నులు ( ఇక్కడ ఆలస్య చెల్లింపు ఛార్జీలు కూడా వర్తిస్తాయి).
కార్డుదారు ఏప్రిల్ 3, 2022 నుండి మే 2, 2022 మధ్యలో ఏ లావాదేవీలు జరపలేదని పరిగణిస్తే మే 2 స్టేట్‌మెంట్‌లో ఔట్‌స్టాండింగ్ కొనుగోలు మొత్తం, వడ్డీ ఛార్జీలు, ఏవైనా ఉంటే ఫీజులు మరియు ఛార్జీలు, మరియూ వర్తించే పన్నులు అన్నీ కలిపి చెల్లించాల్సిన మొత్తం బకాయిగా కనిపిస్తుంది.
కార్డుదారు ఒకవేళ ప్రతి నెలా చెల్లించాల్సిన కనీస మొత్తం (5%)ను చెల్లిస్తూనే దానితో పాటు వడ్డీ కూడా చెల్లిస్తూ ఉంటే అతడు మొత్తం ఔట్‌స్టాండింగ్‌ను 20 నెలల్లో చెల్లిస్తారు (100%/5% = 20).
వడ్డీ సవరణ జరిగిణ తర్వాతి 12 నెలల్లో 11 సార్లు కార్డుదారు చెల్లించాల్సిన కనీస మొత్తం MADను గడువు తేదీలోగా చెల్లించారని పరిగణిస్తే, వడ్డీ రేటు తిరిగి ఇదివరకు ఉన్న అసలు రేటు నెలకు 3.5% (సంవత్సరానికి 42%)కు మార్చబడుతుంది. ఈ రేటు వద్ద గణనకు ఉదాహరణ కోసం దయచేసి అత్యంత ముఖ్యమైన నిబంధనలు మరియు షరతులులోని విభాగం F ('ఫైనాన్స్ ఛార్జీలు') లో చూడండి
APR సవరణ తర్వాతి 12 నెలల్లో ఒకటి కంటే ఎక్కువ సార్లు కార్డుదారు చెల్లించాల్సిన కనీస మొత్తం MADను గడువు తేదీలోగా చెల్లించలేదని పరిగణిస్తే, మరో 12 నెలల వరకు వడ్డీ రేటు నెలకు 3.65% (సంవత్సరానికి 43.8%)గానే కొనసాగుతుంది.

## 2 *పరిమితులు

అంతర్గత ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ క్రెడిట్ ప్రమాణాల ఆధారంగా కార్డుదారులకు క్రెడిట్ పరిమితి మరియు నగదు పరిమితి కేటాయించబడతాయి (యాడ్-ఆన్ కార్డుదారులు కూడా ప్రాథమిక ఖాతాదారులకు ఉండే అవే పరిమితులను కలిగి ఉంటారు కార్డ్ డెలివరీ సమయంలో ఈ పరిమితులు కార్డుదారుకు తెలియజేయబడతాయి. క్రెడిట్ పరిమితి మరియు నగదు పరిమితులు ప్రతి స్టేట్‌మెంట్‌లో కార్డుదారునికి తెలియజేయబడతాయి. స్టేట్‌మెంట్ తయారుచేసే సమయంలో అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితి (అనగా ఉపయోగం కోసం అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితి) స్టేట్‌మెంట్‌లో భాగంగా అందించబడుతుంది. ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ క్రమానుగతంగా కార్డుదారుని ఖాతాను సమీక్షించి, అంతర్గత ప్రమాణాల ఆధారంగా కార్డుదారుని క్రెడిట్ పరిమితిని పెంచుతుంది లేదా తగ్గిస్తుంది. క్రెడిట్ పరిమితిని పెంచుకోవాలని కోరుకునే కార్డుదారులు ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ కి వ్రాతపూర్వక అభ్యర్థనను పంపి, తమ ఆదాయాన్ని నిర్ధారిస్తూ ఆర్థిక పత్రాలను అందించడం ద్వారా దానిని చేయవచ్చు. ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్, తన స్వంత అభీష్టానుసారం మరియు అలా అందించబడిన కొత్త పత్రాల ఆధారంగా, కార్డుదారుని క్రెడిట్ పరిమితిని పెంచవచ్చు.

## 3. *బిల్లింగ్ మరియు స్టేట్‌మెంట్

a) పేర్కొన్న వ్యవధిలో కార్డ్ సక్రియంగా ఉన్న పక్షంలో ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్, గత స్టేట్ మెంట్ తర్వాత నుంచి కార్డుదారు ఖాతాకు క్రెడిట్ చేయబడిన చెల్లింపులు మరియు డెబిట్ చేయబడిన లావాదేవీలను చూపుతూ నెలవారీ స్టేట్‌మెంట్‌ను కార్డుదారునికి పంపుతుంది. ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ ముందుగా నిర్ధారించిన తేదీ నాడు తన రికార్డ్‌లలో ఉన్న మెయిలింగ్ చిరునామాకు లేదా లావాదేవీల స్టేట్‌మెంట్‌ను మెయిల్ చేస్తుంది లేదా తమ రికార్డ్‌లలో ఉన్న ఇమెయిల్ ఐడికి ఇమెయిల్ ద్వారా స్టేట్‌మెంట్‌ను పంపుతుంది.

b) క్రెడిట్ కార్డ్స్ కార్డ్‌దారునికి రివాల్వింగ్ క్రెడిట్ సదుపాయం అందిస్తాయి. కార్డుదారు స్టేట్ మెంట్‌లో ముద్రించబడిన కనీస బకాయి మొత్తం మాత్రమే చెల్లించేలా ఎంచుకోవచ్చు, అలాగే మీ స్టేట్‌మెంట్‌లో ముద్రించబడి ఉన్న చెల్లింపు గడువు తేదీ కంటే ముందే ఆ చెల్లింపును చేయాల్సి ఉంటుంది. బకాయి బ్యాలెన్స్‌ను తదనంతర స్టేట్‌మెంట్ లకు క్యారీ ఫార్వార్డ్ చేసుకోవచ్చు. అలాగే కార్డుదారు చెల్లించాల్సిన మొత్తం సొమ్ము లేదా కనీస బకాయి మొత్తం కంటే ఎక్కువ సొమ్ములో ఏదైనా భాగాన్ని చెల్లించేలా ఎంచుకోవచ్చు. కార్డుదారుల క్రెడిట్ పరిమితికి మించిన బకాయికి అదనంగా చెల్లించాల్సినటువంటి కార్డుదారుల ప్రస్తుత కనీస మొత్తానికి ఏదైనా చెల్లించని కనీస బకాయి మొత్తం జోడించబడుతుంది.

చెల్లించాల్సిన కనీస మొత్తం అనేది బకాయి మొత్తంలో 5% లేదా రూ. 200 (ఏది ఎక్కువైతే అది), అలాగే వర్తించే అన్ని పన్నులు మరియు ఈఎమ్ఐ (ఈఎమ్ఐ ఆధారిత ఉత్పాదనల విషయంలో మాత్రమే) అయి ఉంటుంది. నగదు లేదా క్రెడిట్ పరిమితి అధిగమించబడిన సందర్భంలో అధిక పరిమితి (ఓవర్‌లిమిట్)

(ఒవిఎల్) మొత్తం కూడా ఎంఎడిలో కలపబడుతుంది. మునుపటి స్టేట్‌మెంట్‌లలో ఏవైనా చెల్లించబడని ఎంఎడి, ఏదైనా ఉంటే, అది కూడా కనీస బాకీ మొత్తానికి చేర్చబడుతుంది.

c) కార్డులో చెల్లించవలసిన బాకీలకై చేయబడిన చెల్లింపులు తదుపరి స్టేట్‌మెంట్‌లల్లో గుర్తించబడతాయి (ఎక్నాలెడ్జ్ చేయబడతాయి).
ఆదాయపు పన్ను క్రెడిట్కు సంబంధించిన ఏదైనా వివాదం లేదా పన్నులకు సంబంధించిన ఏదైనా ఇతర విషయం క్రెడిట్ కార్డ్ జారీదారుకు స్టేట్మెంట్ జారీ చేసిన తేదీ నుండి 30 రోజులలోపు తెలియజేయబడుతుంది.

d) కార్డుదారుని కార్డులో చెల్లించవలసిన బాకీలకు ప్రతిగా అందుకున్న చెల్లింపులు అన్ని కనీస బాకీ మొత్తానికి (ఇందులో వర్తించే అన్ని పన్నులు+ ఇఎంఐ + మొత్తం చెల్లించవలసిన బాకీలో 5% ఉంటాయి), ఫీజు & ఇతర ఛార్జీలు, వడ్డీ ఖర్చులు, బాకీ ఉన్న బ్యాలెన్స్ బదిలీ, బాకీ ఉన్న కొనుగోలు మరియు నగదు అడ్వాన్స్, ఈ క్రమంలో వీటికి ప్రతిగా సర్దుబాటుచేయబడతాయి.
క్రెడిట్ కార్డ్ జారీచేసేవారికి తగిన జీఎస్టీ సమ్మతులను చేపట్టడానికి కార్డు దారుడు సరైన మరియు సమయానుసారమైన సమాచారాన్ని అందించే బాధ్యత ఉంటుంది, ఇది క్రెడిట్ కార్డ్ జారీచేసేవారు సరఫరా చేసిన ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడానికి కార్డు దారుడిని  అనుమతిస్తుంది. కార్డు దారుడు అందించిన తప్పుడు సమాచారం కారణంగా లేదా కార్డు దారుడు చేసిన ఏదైనా చర్య లేదా మినహాయింపు కారణంగా కార్డు దారుడు కు ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ కోల్పోవడం లేదా ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ పొందడంలో ఆలస్యం వంటి వాటికి కార్డ్ జారీదారు బాధ్యత వహించరు.

e) కార్డ్ ఖాతా దిశగా చెల్లింపులు క్రింది మార్గాలలో దేని ద్వారానైనా చేయబడవచ్చు:
నెట్‌బ్యాంకింగ్ లేదా మీ ఎస్‌బిఐ ఏటిఎం కమ్ డెబిట్ కార్డు ద్వారా చెల్లింపు చేయడానికి www.tatacard.com లో లాగిన్ అయ్యి, Paynet ఎంపికను ఉపయోగించడం.
స్టేట్‌మెంట్ వెనుక వైపున అందజేయబడిన మెయిలింగ్ చిరునామాకు ఒక చెక్ లేదా డ్రాఫ్ట్ మెయిల్ చేయడం ద్వారా.
మీ నగరంలో లేదా నియుక్తమైన భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖలలో ఉంచబడిన ఎస్ బిఐ కార్డ్ డ్రాప్ బాక్సులో ఒక చెక్ లేదా డ్రాఫ్ట్ చేయడం ద్వారా.
చెక్/డ్రాఫ్ట్ " టాటా కార్డ్స్ నంబర్ xxxx xxxx xxxx xxxx"కు చెల్లించబడేలా ఉండాలి.
ఎన్ఎసిహెచ్: నిర్దిష్ట నగరాల్లో నేషనల్ ఆటోమేటెడ్ క్లియరింగ్ సిస్టమ్ (ఎన్ఎసిహెచ్) ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

f) ఔట్‌స్టాండింగ్ బిల్లును చెల్లించేందుకు టాటా కార్డ్స్ వివిధ మార్గాలను అందిస్తుంది, అవి మంత్లీ స్టేట్‌మెంట్ వెనుకవైపున మరియు టాటా కార్డ్స్ వెబ్‌సైట్‌లో వివరంగా అందించబడతాయి.
కార్డుదారు నుండి అందుకున్న ఏదైనా అడ్వాన్సు భవిష్యత్తులో ఖర్చు చేయబడే మొత్తానికి అడ్వాన్సుగా పరిగణించబడుతుందే కానీ ఎలాంటి ఛార్జీలు/ఫీజులకు కాదు.

g) బిల్లింగ్ వివాదాలు: లావాదేవీలు తేదీ నుంచి 25 రోజుల్లోపల ఏవైనా తేడాల గురించి కార్డుదారు ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్‌కి తెలియజేస్తే, మరియు ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ ఈ తేడాలు వాస్తవమేనని కనుగొంటే తప్ప స్టేట్‌మెంట్ లోని విషయాలన్నీ సరైనవని మరియు కార్డుదారుచే ఆమోదించబడినాయని భావించబడుతుంది. అలాంటి సమాచారం అందిన మీదట ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ తాత్కాలిక ప్రాతిపదికన ఛార్జీని రివర్స్ చేయవచ్చు. తదుపరి పరిశోధనలు పూర్తి అయిన తర్వాత, అటువంటి ఛార్జీల బాధ్యత కార్డుదారు ఖాతాకు ఉంటే, ఛార్జీ, తరువాత స్టేట్‌మెంట్‌లో తిరిగి విధించబడుతుంది.

h) వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం: అన్ని ఫిర్యాదులను ఎస్కలేషన్‌లు టాటా హెడ్, పి.ఒ. బ్యాగ్ 7 – జిపిఒ, న్యూఢిల్లీ – 110001కి మార్క్ చేయాలి లేదా Nodalofficer@sbicard.comకు ఇ-మెయిల్ చేయాలి.

i) సంప్రదింపు వివరాలు:
అన్ని ఫోన్ల నుండి : 39 02 34 56 (మొబైల్ నుండి కాల్ చేసేటప్పుడు మీ నగరం ఎస్‌టిడీ కోడ్‌ను ముందు ఉంచండి) లేదా 1800 180 8282/1860 500 8282 కరెస్పాండెన్స్: మేనేజర్ – కస్టమర్ సర్వీసెస్, ఎస్‌బిఐ కార్డ్స్ & పేమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్., డీఎల్‌ఎఫ్ ఇన్ఫినిటీ టవర్స్, టవర్ సి, 12వ అంతస్తు, బ్లాక్ 2, బిల్డింగ్ 3, డిఎల్‌ఎఫ్ సైబర్ సిటీ గుర్గావ్-122002 (హర్యానా) ఇండియాకు లేదా పిఒ బ్యాగ్ 7–జిపిఒ, న్యూఢిల్లీ – 110001 కు వ్రాయడం ద్వారా లేదా www.tatacard.com ద్వారా లేదా customer.care@tatacard.com కు ఇమెయిల్ వ్రాయడం ద్వారా తెలియజేయండి

j) మర్చంట్ రీఫండ్/క్యాష్‌బ్యాక్/ఫ్లెక్సీపే EMI/రద్దు చేసిన లావాదేవీలు/ మళ్లింపులు/ప్రమోషనల్ క్యాష్‌బ్యాక్ ఏవీ కార్డు బాకీ కోసం పేమెంట్‌గా పరిగణించబడదు.

## 4. *డిఫాల్ట్

డిఫాల్ట్ సందర్భంలో, కార్డ్ ఖాతాలో ఉన్న ఏవైనా బకాయిలను సెటిల్ చేయమని సమయానుగుణంగా కార్డుదారునికి పోస్ట్, ఫ్యాక్స్, టెలిఫోన్, ఇ-మెయిల్, ఎస్ఎమ్ఎస్ ద్వారా రిమైండర్‌లు పంపబడతాయి మరియు/లేదా బకాయిలను గుర్తు చేయడానికి, అనుసరించడానికి మరియు సేకరించడానికి మూడవ పక్షాలను నియమించడం జరగవచ్చు. అలా నియమించబడిన ఏదైనా మూడవ పక్షం రుణాల వసూలుకు సంబంధించిన ప్రవర్తనా నియమావళికి పూర్తిగా కట్టుబడి ఉండాలి.

క్రెడిట్ కార్డుదారు యొక్క డిఫాల్ట్ స్టేటస్‌ను ఆర్‌బిఐ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందిన మరియు ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ సభ్యులుగా ఉన్న క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీకి నివేదించే ముందు, మేము కార్డుదారునికి నెల నోటీస్‌ను అందిస్తాము.

ఒకవేళ కార్డుదారు డీఫాల్టర్‌గా నివేదించబడిన తరువాత అతని/ఆమె బకాయిలను చెల్లించినట్లయితే, ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ నుండి డిఫాల్టర్ స్టేటస్‌ను విరమించుకుంటుంది. వినియోగదారు క్రెడిట్ నివేదికలో ఈ మార్పులు కనిపించడానికి 45-60 రోజులు పట్టవచ్చు.

క్రెడిట్ కార్డ్ సౌలభ్యాలను నిర్వహించే నిబంధనలు మరియు షరతులు సప్లిమెంటరీ /యాడ్-ఆన్ కార్డుదారుకు కూడా వర్తిస్తాయి.

ఎస్‌బిఐసిపిఎస్ఎల్ ప్రతి నెలా సూచించిన ఆకృతిలో క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీకి కార్డుదారు డేటా సమర్పిస్తుంది. సమర్పించిన డేటాను క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ 30 రోజుల సమయంలో వారి సర్వర్‌కు అప్‌లోడ్ చేస్తుంది.

ప్రాథమిక కార్డుదారు దివాలా తీసినా లేదా మరణించినా కార్డ్ ఖాతాలో చెల్లించవలసిన బాకాయి మొత్తం, అలాగే విధించబడిన కానీ ఇంకా కార్డ్ ఖాతాకి ఛార్జీ చేయబడని ఏవైనా ఛార్జీల మొత్తంతో కలిపి వెంటనే ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు పూర్తిగా చెల్లించాల్సి వస్తుంది మరియు కార్డు ఖాతా వెంటనే రద్దు అయిపోతుంది. కార్డు ఖాతాలో ఉన్న ఏదైనా చెల్లించవలసిన బకాయి సొమ్మును సెటిల్ చేసేందుకు ప్రాథమిక కార్డుదారుని ఎస్టేట్ బాధ్యత కలిగి ఉంటుంది మరియు అటువంటి చెల్లించవలసిన బకాయిలను వసూలు చేయడంలో అయ్యే చట్టపరమైన ఫీజు మరియు ఖర్చులతో సహా అన్ని ఖర్చులను ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు పరిహారం చెల్లించాలి. ఇటువంటి తిరిగి చెల్లింపుల పెండింగ్‌లో ఉండగా, ఎస్‌బిఐసిపిఎస్ఎల్ తమ అమలులో ఉన్న రేట్ల ప్రకారం ఫైనాన్స్ ఛార్జీలు విధించడం కొనసాగించే హక్కును కలిగి ఉంటుంది.

## 5. కార్డుదారుతనం ముగింపు/రద్దు

a) ఏ సమయంలోనైనా కార్డుదారు ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు వ్రాయడం ద్వారా లేదా ఎస్‌బిఐ కార్డ్ హెల్ప్‌లైన్‌కి కాల్ చేయడం ద్వారా, అలాగే కార్డు(ల)ను ఏటవాలుగా కోయడం ద్వారా ఒప్పందాన్ని రద్దు చేసుకోవచ్చు. వ్రాతపూర్వక అభ్యర్థన ఆధారంగా యాడ్ ఆన్ కార్డులతో సహా అన్ని కార్డులు రద్దు చేయబడతాయి. కార్డుదారుడు స్వచ్ఛందంగా మూసివేసిన సమయంలో నెగిటివ్ రివార్డ్ పాయింట్ బ్యాలెన్స్ ఉన్నట్లయితే, అటువంటి నెగిటివ్ రివార్డ్ పాయింట్ల తత్సమాన విలువ ఆటోమేటిక్‌గా స్టేట్‌మెంట్ డెబిట్‌గా మార్చబడుతుంది, కార్డుదారుడు ఏదైనా ఇతర బకాయిలతో పాటుగా చెల్లించాల్సి ఉంటుంది. కార్డు ఖాతాలో చెల్లించవలసి ఉన్న బకాయి మొత్తాలు అన్నింటినీ చెల్లించిన తరువాత రద్దు అమలులోకి వస్తుంది. వార్షిక, చేరడం లేదా పునరుద్ధరణ ఫీజు ప్రో-రేటా ప్రాతిపదికన రీఫండ్ చేయబడుతుంది.

ఉదాహరణ – స్వచ్ఛందంగా మూసివేసిన సమయంలో నెగిటివ్ రివార్డ్ పాయింట్ బ్యాలెన్స్ : -1000

స్వచ్ఛందంగా మూసివేసిన తరువాత, -1000 నెగిటివ్ రివార్డ్ పాయింట్ బ్యాలెన్స్ ఆటోమేటిక్‌గా రూ. 250 స్టేట్‌మెంట్ డెబిట్‌గా మార్చబడుతుంది. అంటే 1000 నెగిటివ్ రివార్డ్ పాయింట్‌లు X ప్రతి రివార్డ్ పాయింట్‌కు రూ.0.25 (ఈ మార్పిడి విలువ విభిన్న కార్డ్ వేరియెంట్‌లకు మారవచ్చు). ఈ మొత్తం కార్డుదారుడి ఖాతాకు ఛార్జ్ చేయబడుతుంది మరియు ఏదైనా ఇతర బకాయిలతోపాటుగా కార్డుదారుడి ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

b) వ్యాపార లేదా భద్రతా కారణాల రీత్యా అవసరమని ఎస్‌బిఐసిపిఎస్ఎల్ సహేతుకంగా విశ్వసిస్తే మరియు/ లేదా ఏదైనా చట్టపరిరక్షణ ఏజెన్సీ మరియు/లేదా ఏదైనా ప్రభుత్వ అధికార సంస్థ అభ్యర్థనపై మరియు/లేదా ఎస్‌బిఐసిపిఎస్ఎల్ & వారి వినియోగదారుకు వర్తించే చట్టాలు & నియంత్రణల క్రింద, ముందుగా నోటీసు ఇవ్వకుండానే ఏ సమయంలోనైనా కార్డుదారు యొక్క ఖాతా వినియోగాన్ని పరిమితం చేయడం, రద్దు చేయడం లేదా తాత్కాలికంగా నిలిపివేయడం వంటివి కూడా ఎస్‌బిఐసిపిఎస్ఎల్ చేయవచ్చు.

కార్డుదారు చెల్లించవలసిన బాకీని ఎగవేస్తే లేదా పొడిగించబడిన క్రెడిట్ పరిమితిని మించిపోతే, క్రెడిట్ కార్డుపై సౌలభ్యాన్ని ఎస్‌బిఐసిపిఎస్ఎల్ తాత్కాలికంగా నిలిపివేయవచ్చు. ఒప్పందం ముగిసిన తర్వాత లేదా కార్డ్ ఖాతా వినియోగం తాత్కాలికంగా నిలిపివేయబడినప్పుడు కార్డ్‌ను ఉపయోగించరాదు.

c) అటువంటి పరిస్థితిలో, కార్డుదారు తప్పక (చట్టప్రకారం అవసరమైన ఏదైనా ఎగవేత లేదా ఇతర నోటీసుకు లోబడి ఉన్నప్పుడు) ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు ఖాతాలో గల చెల్లించవలసిన బాకీ మొత్తాన్ని వెంటనే చెల్లించవలసి ఉంటుంది. ఇందులో ఇంకా ఖాతాకు ఛార్జీ చేయబడని అన్ని లావాదేవీలు మరియు ఇతర మొత్తాలతో సహా ఒప్పందం ప్రకారం ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు బాకీ ఉన్న అన్ని మొత్తాలు ఉంటాయి. కార్డుదారు అటువంటి అన్ని బకాయి మొత్తాలను చెల్లించే వరకు కార్డుదారుని ఖాతా మూసివేయబడిననట్లు పరిగణించబడదు.

## 6. కార్డు కోల్పోవడం/దొంగతనం/దుర్వినియోగం

a) ప్రైమరీ కార్డు లేదా ఏదైనా యాడాన్ క్రెడిట్ కార్డు పోయినా, ఎక్కడైనా పెట్టి మర్చిపోయినా, దొంగతనం జరిగినా, విరిగిపోయినా, సమయానికి చేరకపోయినా లేదా కార్డ్‌దారుని అనుమతిలేకుండా క్రెడిట్ కార్డ్‌ను మరెవరో ఉపయోగిస్తున్నారని అనుమానం కలిగినా కార్డ్‌దారుడు తక్షణమే ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌ని టాటా కార్డ్స్ హెల్ప్‌లైన్ ద్వారా వీలైనంత త్వరగా సంప్రదించాలి. ఒక్కసారి ఒక కార్డ్ పోయిందని నివేదించబడప్పుడు, అది, ఏ పరిస్థితుల్లోనూ కార్డ్‌దారుడు తదనుగుణంగా తిరిగిపొందినా కూడా వాడకూడదు, మరియు కార్డ్‌దారుడు దాన్ని డైయోగ్నల్‌గా సగానికి చించివేయాలి.

- కార్డుదారు ఐవిఆర్‌పై లేదా మా వెబ్‌సైట్ www.tatacard.com పై లేదా ఎస్ఎంఎస్ ఆధారిత సేవ ద్వారా తక్షణమే కార్డును బ్లాక్ చేయవచ్చు
- మీరు పోగొట్టుకున్న/ కోల్పోయిన కార్డుని ఎస్ఎంఎస్ ద్వారా నిరోధించేందుకు మీ నమోదిత మొబైల్ నంబర్ నుండి 5676791 కు BLOCK XXXX అని ఎస్ఎంఎస్ పంపించండి. (XXXX = మీ కార్డ్ నంబర్‌లోని చివరి 4 అంకెలు). మీరు అభ్యర్థన పంపిన 5 నిమిషాల్లో మీకు ఒక ధృవీకరణ ఎస్ఎంఎస్ అందకపోతే, దయచేసి కార్డు నిరోధించబడిందని పరిగణించకండి. మీ కార్డుని వెంటనే నిరోధించేందుకు మరియు ఏదైనా దుర్వినియోగం నివారించడానికి దయచేసి హెల్ప్ లైన్‌కి కాల్ చేయండి.

b) కార్డుని పోగొట్టుకున్నట్లు ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు నివేదించడానికి ముందు వరకు, ఖాతాలో జరిగిన ఏవైనా లావాదేవీలకు మరియు తత్ఫలితంగా కలిగే నష్టాలకు ఎస్‌బిఐసిపిఎస్ఎల్ ఎటువంటి బాధ్యత వహించదు మరియు అటువంటి నష్టాలకు సంబంధించిన పూర్తి బాధ్యత కార్డు వినియోగదారుడే వహించవలసి ఉంటుంది. కార్డుని పోగొట్టుకోవడం లేదా దొంగతనం గురించి ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు తెలియజేయడంతో పాటు, ఏదైనా క్రెడిట్ కార్డు(ల) దొంగతనం గురించి కార్డుదారు పోలీసుకు రిపోర్ట్ చేయాలి మరియు ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలి. అయితే, కార్డుదారుని సమ్మతితో లేదా ఒక అదనపు కార్డు గ్రహీత యొక్క సమ్మతితో, ఎవరైనా కార్డు లేదా పిఐఎన్ (PIN) పొంది దుర్వినియోగం చేసినప్పుడు జరిగే అన్ని నష్టాలకు కార్డుదారునిదే బాధ్యత అయి ఉంటుంది.

c) "వినియోగదారు సంరక్షణకు సంబంధించి జులై 6 2017వ తేదీన భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) ప్రకటించిన నియమాలకు లోబడి - అనాధీకృత ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో వినియోగదారుల బాధ్యతను పరిమితం చేసేందుకు, క్రెడిట్ కార్డ్‌కి సంబంధించిన అనధికారిక లావాదేవీలకు సంబంధించిన వినియోగదారు భద్రతను నిర్ధారించుకునేందుకై ఒక విధానం రూపొందించబడింది. టాటా కార్డ్ యొక్క వెబ్ సైట్‌లో "వినియోగదారు ఫిర్యాదు పరిష్కార విధానం"లో వాటిని నవీకరించాము. పారదర్శకతకు సంబంధించిన సూత్రాలు మరియు వినియోగదారుల ప్రవర్తనలపై విధానం ఆధారపడి ఉంటుంది"

d) కార్డుదారు గనక మోసపూరితంగా ప్రవర్తించి ఉంటే అన్ని నష్టాలకు కార్డుదారునిదే బాధ్యత అయి ఉంటుంది. కార్డుదారు గనక సహేతుకమైన రక్షణ లేకుండా వ్యవహరించి ఉంటే, కలిగే అన్ని నష్టాలకు కార్డుదారునిదే బాధ్యత అయి ఉండవచ్చు. ఎస్‌బిఐసిపిఎస్ఎల్ పేర్కొన్న విధంగా రక్షణలను అనుసరించడంలో కార్డుదారు విఫలమైతే ఇది వర్తించవచ్చు.

e) కార్డుదారు లేదా ఎవరైనా అదనపు కార్డుదారుని సూచించకుండా, కార్డు లేదా పిఐఎన్ (PIN) యొక్క కోల్పోవడం, దొంగిలించబడటం లేదా దుర్వినియోగానికి సంబంధించినది అని ఎస్‌బిఐసిపిఎస్ఎల్ పరిగణించే ఏదైనా సమాచారాన్ని, పోలీసు లేదా ఇతర సంబంధిత అధికారులకు ఎస్‌బిఐసిపిఎస్ఎల్ అందజేయవచ్చు.

f) మీ క్రెడిట్ ఖాతాలో మీ మొబైల్ నంబర్‌తో సహా సంప్రదింపు వివరాలలో మార్పులను వ్యవస్థలో మీ కొత్త అలాగే అంతకుముందు గల సంప్రదింపు వివరాలకు తెలియజేయబడుతుంది. మా రికార్డులలో మొబైల్ నంబర్‌తో సహా మీ ప్రస్తుత సంప్రదింపు వివరాలను అప్‌డేట్ చేసి ఉంచాలని సలహా ఇవ్వబడుతోంది.

g) టాటా కార్డ్స్ నిర్దిష్ట కార్డులకు అవి పోయినా/ దొంగిలించబడినా బీమా పరిధిలోనికి వచ్చేలా ఒక కాంప్లిమెంటరీ బీమాని అందజేస్తుంది. ఈ బీమా ఐసిఐసిఐ లాంబోర్డ్ జెనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లేదా టాటా కార్డ్స్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర బీమా కంపెనీలు అందిస్తాయి. ఏదైనా క్లెయిమ్ పరిష్కారం విషయంలో తలెత్తే వివాదాలకు ఐసిఐసిఐ లాంబోర్డ్ జెనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

బాధ్యత వహిస్తుంది అయితే టాటా కార్డ్స్ క్లెయిమ్ పరిష్కారంలో తలెత్తే వివాదాలకు మాత్రం బాధ్యత వహించదు. బీమాకి సంబంధిత షరతులు మరియు నిబంధనలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం, కార్డుదారులు తమకు అందజేయబడిన స్వాగత కిట్‌లోని కరపత్రాన్ని చూడవలసిందిగా లేదా www.tatacard.com ని సందర్శించవలసిందిగా సూచించడమైనది.

## 7. వెల్లడింపు

భారత ఆర్థిక వ్యవస్థ యొక్క కార్యాచరణ మరియు స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు ప్రథమ ప్రయత్నంగా క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ భారతదేశ ప్రభుత్వం మరియు భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బిఐ) చే చేపట్టబడింది. బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల మధ్య సమాచార మార్పిడి కోసం ఒక సమర్థవంతమైన వ్యవస్థగా అందించటానికి ఆర్‌బిఐ ప్రయత్నాలకు ఇది దన్నుగా ఉంది, వివిధ సంస్థల నుంచి మెరుగైన క్రెడిట్ నిబంధనలు పొందుటకు కార్డుదారులకు ఇది తోడ్పడుతుంది.
ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ తన సమాచారాన్ని (ఆర్‌బిఐ నుండి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందిన) క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీతో పంచుకోవడానికి కార్డుదారు అనుమతిస్తారు. కార్డుదారు తిరిగి చెల్లింపులకు సంబంధించిన సమాచారాన్ని ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ 45 నుండి 60 రోజుల వ్యవధిలో క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీకి అందిస్తుంది.
వివాదం తలెత్తిన సందర్భంలో కార్డుదారును డిఫాల్టర్‌గా నివేదించే ముందు రిపోర్టింగ్ విధానానికి ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ తగిన సవరణలు చేస్తుంది. ఐతే సమాచారాన్ని బహిర్గతం/విడుదల చేయటం అటువంటి వివాదాలను దర్యాప్తు చేసి పరిష్కరించటానికి అందుబాటులో ఉన్న సమయం మీద ఆధారపడి ఉంటుంది అని కూడా గమనించాలి.

ఆ మేరకు కార్డుదారునికి ఎటువంటి నోటీసు లేకుండా ప్రస్తుతం ఉన్న లేదా కార్డు ఖాతాల సరైన నిర్వహణ, ధృవీకరణ మరియు ఇతర నిర్వాహక సేవల కోసమై ఎస్‌బిఐసిపిఎస్ ఎల్ కార్డుదారుని గురించిన సమాచారాన్ని, చెల్లింపులు చేయడంలో కార్డుదారు చేస్తున్న జాప్యాన్ని గురించి ఆర్థిక సంస్థలతోనూ, యాజమాన్యాలతోనూ మరియు ఎస్‌బిఐసిపిఎస్ ఎల్ ద్వారా నియమించబడిన ఇతర మూడవ పక్షాలతోనూ పంచుకోవచ్చునని కార్డుదారు అంగీకరిస్తున్నారు.

ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్‌కి సంబంధించిన గ్రూప్ కంపెనీలు, అనుబంధ సంస్థలు, అనుసంధాన సంస్థలు మరియు/లేదా సహాయక సంస్థలకు చెందిన వివిధ ఉత్పత్తులు మరియు వాటి యొక్క సేవలను మార్కెటింగ్ చేసేందుకు కార్డుదారుకి సంబంధించిన సమాచారాన్ని ఎస్ బిఐసిపిఎస్‌ఎల్‌కి చెందిన వివిధ సంస్థలతో కూడా పంచుకోవచ్చు.

టాటా కార్డ్స్‌కి సంబంధించిన అతి ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు www.tatacard.comలో కూడా అందుబాటులో ఉన్నాయి.

ముఖ్యమైన రెగ్యులేటరీ సమాచారం

- ఈకార్డు భారతదేశం మరియు విదేశాలలో ఉపయోగానికి చెల్లుతుంది. అయితే, ఇది నేపాల్ మరియు భూటాన్‌లలో విదేశీ కరెన్సీ లావాదేవీలు చేయటానికి చెల్లదు.
- భారతదేశం వెలుపల లావాదేవీల కోసం కార్డు వాడుక ఆర్‌బిఐ ఎక్స్‌ఛేంజ్ కంట్రోల్ నియంత్రణలు మరియు విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, 1999 సహా వర్తించే చట్టానికి అనుగుణంగా చేయాలి. ఇంటర్నెట్ వ్యాపార పోర్టల్ ద్వారా విదేశీ మారక ట్రేడింగ్‌కు అనుమతి లేదు. ఏవైనా ఉల్లంఘనలు లేదా అనుసరించడానికి విఫలమైన సందర్భంలో మీరు శిక్షా చర్యకు బాధ్యులు కావచ్చు. విదేశీ మారక అధికారానికి సంబంధించి మీ అధీకృత డీలర్ (ఎడి) ను సంప్రదించాలి.
- క్రెడిట్ కార్డు ఖాతాలో ఏదైనా క్రెడిట్ బ్యాలెన్స్ ఉంటే దీనిని మీకు తిరిగి ఇవ్వటానికి టాటా కార్డ్స్‌కు అధికారం ఉంది.
- క్రెడిట్ కార్డులను విదేశీ సంస్థలలో పెట్టుబడులకు లేదా విదేశీ సంస్థల ఏర్పాటు వంటి పెట్టుబడుల లావాదేవీల కోసం దయచేసి ఉపయోగించవద్దు ఎందుకంటే ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్ నివాసితుల ద్వారా విదేశాలలో ఉమ్మడి పెట్టుబడి / పూర్తిగా సొంతమైన అనుబంధ సంస్థ క్రింద ఇది అనుమతించబడిన పద్ధతి కాదు.
- ఆర్‌బిఐ మాస్టర్ సర్క్యులర్ ప్రకారము – నివాసితులకు భారతదేశం నుంచి ఇతర చెల్లింపుల సౌకర్యాలపై మాస్టర్ సర్క్యులర్, నిషేధించబడిన లాటరీ టికెట్లు, నిషిద్ధ లేదా బహిష్కరించిన పత్రికలు వంటి వాటి కొనుగోలు, లాటరీలలో పాల్గొనటం, కాల్ బ్యాక్ సర్వీసులకు చెల్లింపులు మొదలైన వాటి కోసం వాడటం నిషిద్ధం, ఎందుకంటే అటువంటి వస్తువులు/కార్యకలాపాలకు విదేశీ మారకం తీసుకోవటానికి అనుమతి లేదు. మరిన్ని వివరాల కోసం నివాసితుల కోసం భారతదేశం నుండి ఇతర చెల్లింపులు సౌకర్యాలపై మాస్టర్ సర్క్యులర్‌ను చూడండి.

## 8: *ఛార్జీల షెడ్యూల్

| | |
|---|---|
| **ఫీజు** | |
| వార్షిక ఫీజు (ఒకే సారి)<br>పునరుద్ధరణ ఫీజు (ప్ర.సం.)<br>యాడ్-ఆన్ ఫీజు (ప్ర.సం.) | రూ. 0 – రూ. 2,999<br>రూ. 0 – రూ. 2,999<br>ఏమీ లేదు |
| **పొడిగించబడిన క్రెడిట్** | |
| వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధి | 20-50 రోజులు (రిటెయిల్ కొనుగోళ్ళపై మాత్రమే మరియు అంతకు మునుపటి నెల చెల్లించవలసిన బాకీ మొత్తం పూర్తిగా చెల్లించబడి ఉంటే మాత్రమే వర్తిస్తుంది) |
| ఫైనాన్స్ ఛార్జీలు | అన్‌సెక్యూర్డ్ కార్డ్‌లకు నెలకు 3.50% (సంవత్సరానికి 42%); 01 సెప్టెంబర్ 2021 నుండి సెక్యూర్డ్ కార్డ్‌లకు నెలకు 2.5% (సంవత్సరానికి 30%) నుండి 2.75% (సంవత్సరానికి 33%) వరకు సవరించబడింది. |
| కనీస ఫైనాన్స్ ఛార్జీలు: | రూ.25 |
| బకాయి ఫైనాన్స్ ఛార్జీలు | 12 నెలల వ్యవధిలో రెండు సార్లు గడువు తేదీ లోగా చెల్లించాల్సిన కనీస మొత్తాన్ని చెల్లించకపోతే నెలకు 3.65% (సంవత్సరానికి 43.8%) (సెక్యూర్డ్ మరియు శౌర్య కార్డులు మినహా). |
| కనీసపు బాకీ మొత్తం | చెల్లించవలసిన బాకీ మొత్తం యొక్క 5% (కనీసం. రూ. 200) + అన్ని వర్తించే పన్నులు + ఇఎంఐ (ఇఎంఐ ఆధారిత ఉత్పాదనల విషయంలో) + ఒవిఎల్ మొత్తం (ఏదైనా ఉంటే) |
| **నగదు అడ్వాన్స్** | |
| నగదు అడ్వాన్స్ పరిమితి | కార్డ్ పరిమితిలో 80% వరకు (గరిష్ఠంగా 12k/రోజుకి టైటానియమ్ కొరకు మరియు 15k/రోజుకి ప్లాటినమ్ కార్డ్స్ కొరకు) |
| ఉచిత క్రెడిట్ వ్యవధి | ఏమీ లేదు (నిల్) |

| | |
|---|---|
| ఫైనాన్స్ ఛార్జీలు | అన్‌సెక్యూర్డ్ కార్డ్‌లకు నెలకు 3.50% (సంవత్సరానికి 42%); 01 సెప్టెంబర్ 2021 నుండి సెక్యూర్డ్ కార్డ్‌లకు నెలకు 2.5% (సంవత్సరానికి 30%) నుండి 2.75% (సంవత్సరానికి 33%) వరకు సవరించబడింది.<br>పైన పేర్కొన్న ఛార్జీలు నగదును విత్‌డ్రా చేసుకున్న రోజు నుండి వర్తించబడతాయి. |
| కనీస ఫైనాన్స్ ఛార్జీలు: | రూ.25 |
| బకాయి ఫైనాన్స్ ఛార్జీలు | 12 నెలల వ్యవధిలో రెండు సార్లు గడువు తేదీ లోగా చెల్లించాల్సిన కనీస మొత్తాన్ని చెల్లించకపోతే నెలకు 3.65% (సంవత్సరానికి 43.8%) (సెక్యూర్డ్ మరియు శౌర్య కార్డులు మినహా). |
| **నగదు అడ్వాన్స్ ఫీజు** | |
| ఎస్‌బిఐ ఎటిఎంలు/ ఇతర జాతీయ ఎటిఎంలు | లావాదేవీ మొత్తం యొక్క 2.5% (కనీస మొత్తం రూ. 500కి లోబడి) |
| అంతర్జాతీయ ఎటిఎంలు | లావాదేవీ మొత్తం యొక్క 2.5% (కనీస మొత్తం రూ. 500కి లోబడి) |
| **ఇతర ఛార్జీలు & ఫీజులు** | |
| నగదు చెల్లింపు రుసుము: | రూ. 250 |
| చెల్లింపు నిరాదరణ ఫీజు | చెల్లింపు మొత్తం యొక్క 2% (కనీస మొత్తం రూ. 500కి లోబడి) |
| స్టేట్‌మెంట్ వెలికి తీయడం | (రిట్రీవల్) ఒక్కో స్టేట్‌మెంట్‌కి రూ. 100 (>2 నెలల పాతవి) |
| చెక్ చెల్లింపు ఫీజు | రూ. 100 |
| **ఆలస్యంగా చెల్లింపు** | **బాకీ మొత్తం రూ.0-రూ.500 వరకు ఉంటే ఏమీ ఉండదు (నిల్)** |

| | |
|---|---|
| | **బాకీ మొత్తం రూ.500 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా రూ.1000 ఉంటే రూ.400;**<br>**బాకీ మొత్తం రూ.1000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా రూ.10,000ఉంటే రూ.750;**<br>**బాకీ మొత్తం రూ.10,000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా రూ.25,000 ఉంటే రూ.950;**<br>**బాకీ మొత్తం రూ.25,000 కంటే ఎక్కువ మరియు గరిష్టంగా 50,000 ఉంటే రూ.1100;**<br>**బాకీ మొత్తం రూ.50,000 కంటే ఎక్కువ ఉంటే రూ.1300;** |
| **అదనపు ఆలస్య చెల్లింపు ఛార్జీలు** | **రూ. 100** |
| మీరిన పరిమితి (ఓవర్ లిమిట్) | పరిమితి మీరిన (ఓవర్ లిమిట్) మొత్తం యొక్క 2.5% (కనీస మొత్తం రూ. 600కి లోబడి) |
| కార్డు భర్తీ (రీప్లేస్‌మెంట్) | రూ. 100 - రూ. 250 (ఆరమ్ కొరకు రూ.1500) |
| అత్యవసర కార్డు భర్తీ రీప్లేస్‌మెంట్ (విదేశంలో ఉన్నప్పుడు) | అసలు ధర (వీసా కోసం $175 మరియు మాస్టర్ కార్డ్ కోసం $148 కు లోబడి ఉంటుంది) |
| విదేశీ నగదు లావాదేవీ | మార్పిడి మార్క్ అప్: 3.5%. 01 డిసెంబర్ 2021 నుండి, లావాదేవీ రీఫండ్‌లపై మార్పిడి మార్క్‌అప్ ఫీజు కూడా విధించబడుతుంది |
| డైనామిక్ & స్టాటిక్ కరెన్సీ లావాదేవీ | మార్పిడి మార్కప్: 3.50% (రూ. 1000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలకు మాత్రమే) 01 డిసెంబర్ 2021 నుండి, లావాదేవీ రీఫండ్‌లపై మార్క్‌అప్ ఫీజు కూడా విధించబడుతుంది. |
| రివార్డుల రిడంప్షన్ ఫీజు | రూ. 99 (బహుమతులు, స్టేట్‌మెంట్ క్రెడిట్ మరియు నిర్దిష్ట వోచర్‌లపై మాత్రమే) |

| | |
|---|---|
| ప్రాధాన్యతా పాస్ లాంజ్ ఛార్జీలు | ప్రాధాన్యత పాస్ ద్వారా భారతదేశంలోని అన్ని విమానాశ్రయాల లాం జ్సందర్శనలు ప్రోగ్రామ్‌కి ఒక్కో సందర్శనకి $27 వినియోగపు రుసుము + వర్తించే పన్నులతో కలిపి ఛార్జ్ చేయబడుతుంది.<br><br>ప్రాధాన్యత పాస్ ప్రోగ్రామ్ ద్వారా భారతదేశానికి వెలుపలి అన్ని విమానాశ్రయ లాంజ్ సందర్శనలకు అభినందన పూర్వక సందర్శనలు ముగిసిపోయిన తర్వాత, ఒక్కో సందర్శనకు $27 + వర్తించే పన్నులు వినియోగపు రుసుముగా ఛార్జ్ చేయబడుతుంది. మరిన్ని వివరాల కోసం, దయచేసి tatacard.comని సందర్శించండి. ప్రియారిటీ పాస్ ఉన్న టాటా కార్డుదారుతోపాటు ప్రయాణించే అతిథులందరికీ విమానాశ్రయ లాంజ్‌ని సందర్శించేందుకు, ఒక్కో సందర్శనకు $27 + వర్తించే పన్నులు వినియోగపు రుసుముగా ఛార్జ్ చేయబడుతుంది. |
| **సర్ ఛార్జి** | |
| రైల్వే టిక్కెట్లు-రైల్వే కౌంటర్లు టిక్కెట్లు-www.irctc.co.in | రూ. 30 + లావాదేవీ మొత్తంలోని 2.5% రైల్వే లావాదేవీ మొత్తం యొక్క 1% + వర్తించే అన్ని పన్నులు |
| పెట్రోల్ పంపుల వద్ద విక్రయించబడే పెట్రోల్ & అన్ని ఉత్పాదనలు/సేవలు | ప్లాటినం కార్డులకైతే ఒక్కసారికి రూ. 500 మరియు రూ. 4000 మధ్య ఖర్చు చేసిన లావాదేవీపై, ఇతర కార్డులకైతే రూ.500 మరియు రూ.3000 మధ్య చేసిన లావాదేవీపై కనీసం రూ.10 రుసుముతో లావాదేవీ విలువపై 1%(వర్తించే అన్ని సందర్భాలలో వర్తించే అన్ని పన్నులను మినహాయించి + ఇతర ఛార్జీలు); ప్లాటినమ్ కార్డ్స్ కొరకు ప్రతి క్రెడిట్ కార్డ్ ఖాతాకి ప్రతి స్టేట్‌మెంట్ సైకిల్‌కి గరిష్టంగా రూ. 250 సర్‌ఛార్జీ వెయివర్; అన్ని ఇతర కార్డ్స్ కొరకు ప్రతి క్రెడిట్ కార్డ్ ఖాతాకి రూ. 100 |
| కస్టమ్స్ సుంకం (డ్యూటీ) చెల్లింపు | లావాదేవీ మొత్తంలోని 2.25% (కనీస మొత్తం రూ. 75కి లోబడి) |

పైన ఇవ్వబడిన ఫీజులు, వడ్డీ, ఛార్జీలపై అన్ని పన్నులు వర్తిస్తాయి.

'వర్తించే పన్నులు'(జులై 1, 2017వ తేదీన మరియు ఆ తర్వాత ఇవ్వబడిన స్టేట్‌మెంట్స్‌కు) అనగా:

- స్టేట్‌మెంట్ తేదీ నాటికి టాటా కార్డ్స్ రికార్డులలో స్టేట్‌మెంట్ ప్రకారం "హర్యానా" రాష్ట్రం నివాసంగా గల కార్డుదారులకు - కేంద్ర పన్ను @ 9% మరియు రాష్ట్ర పన్ను @ 9%
- స్టేట్‌మెంట్ తేదీ నాటికి టాటా కార్డ్స్ రికార్డులలో స్టేట్‌మెంట్ ప్రకారం "హర్యానా" రాష్ట్రం నివాసంగా గల కార్డుదారులకు -ఇంటిగ్రేటెడ్ ట్యాక్స్ @ 18%

కార్డుదారు ఖాతా కోసం చేయబడిన అన్ని చెల్లింపులు కనీస బాకీ మొత్తం (ఇందులో అన్ని వర్తించే పన్నులు + ఇఎంఐ ఆధారిత ఉత్పాదనలపై ఇఎంఐ + చెల్లించవలసిన మొత్తం బాకీ యొక్క 5% ఉంటుంది), ఫీజు & ఇతర ఛార్జీలు, వడ్డీ ఛార్జీలు, బ్యాలెన్స్ బదిలీ ఔట్‌స్టాండింగ్, కొనుగోలు ఔట్‌స్టాండింగ్ మరియు నగదు అడ్వాన్స్ క్రమంలో సెటిల్ చేయబడతాయి.

మీరు కార్డ్‌ని వినియోగించడం కొనసాగించినట్లయితే, ఈ సవరణలకు మీరు అంగీకరించినట్లు భావించబడుతుంది.

## టాటా కార్డ్స్ హెల్ప్‌లైన్

39 02 34 56 (నంబర్‌కి ముందు స్థానిక STD కోడ్‌ని ఉంచండి),
1800 180 8282/1860 500 8282

సెప్టెంబర్ 2019 నాటికి ఈ కమ్యూనికేషన్‌లోని సమాచారం మొత్తం సరైనది మరియు ఎస్‌బిఐసిపిఎస్ఎల్ విచక్షణకు లోబడి మార్పులు చోటు చేసుకోవచ్చు. టాటా కార్డ్స్‌కు సంబంధించిన అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు www.tatacard.com లో కూడా అందుబాటులో ఉంటాయి.

ఎస్బిఐ కార్డ్స్ & పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్.
పి.ఓ. బాగ్ నం 28, న్యూ ఢిల్లీ -110 001
దయచేసి మా వెబ్సైట్ను ఇక్కడ సందర్శించండి: www.sbicard.com

Ver: FY22 10